# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం | 11 | జూన్ | 2025 | పేజీలు: 6




జిల్లా వ్యాప్తంగా

పీఎం జన్మాన్

## డీఏ-జిగువా పథకాలపై అవగాహన

జూన్ 15 నుండి

జూన్ 30 వరకు ఐ ఈ సీ డ్రైవ్

2



ప్రజలను భయపెట్టి

## దందా చేసే రౌడీ అరెస్ట్

జిల్లాలో రౌడీయిజం లేకుండా చేస్తాం

రౌడీ అని పేరు చెప్పుకొని దం దా చేసే వారిపై పోలీసుల ఉ క్కుపాదం

ప్రజలను భయభ్రాంతులకు గు రిచేసేలా ఇలాంటి చర్యలు చే పట్టిన, చట్టపరమైన చర్యలు తప్పవు

రౌడీ క్రైంచీ సలీంతో పాటు, ఇద్దరి అరెస్ట్

ఇప్పటివరకు కీలక నిందితుడు క్రైంచీ సలీం పై 5 కేసులు నమో దు

ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ లో బాధితుని హిం సించి కొట్టిన కేసు, రూరల్ పో లీస్ స్టేషన్ లో ఎక్స్ ట్రాక్షన్, ఆ మ్స్ యాక్ట్ లలో కేసులు

వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

6

## చదువు వల్ల ఆదివాసీలకు
# అభివృద్ధి సాధ్యం

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

మారుమూల అటవీ ప్రాంతం భగవాన్ పూర్ కి ద్విచక్ర వాహా నంపై చేరుకొని పోలీసులు మీ కోసం కార్యక్రమం ఏర్పాటు

స్వయంగా అడవిలో 7 కిలోమీ టర్లు ద్విచక్ర వాహనం నడిపి ఆదివాసులకు అవగాహన

భీంపూర్ మండలం గుబిడి, టె కిడి రాంపూర్, కరంజీ, భగ వా న్ పూర్ లలో పోలీసులు మీకో సం కార్యక్రమాలు

ఆదివాసీలు గంజాయికి దూ రంగా ఉండాలని, వాహనం నడిపే క్రమంలో ట్రాఫిక్ నియ మాలు పాటించాలి అని సూ చనలు

త్వరలోనే ఆదిలాబాద్‌లో జాబ్ మేళా

నిరుద్యోగ యువత అగ్నివీర్ లో ఉద్యోగం సాధించి దేశ సేవ చేయాలి

ఉన్నత విద్యాసభ్యసించి ఉన్న త స్థానాలకు ఎదగాలి

యువత క్రీడారంగంలో అభివృ ద్ధి చెందాలి

క్రీడా కారులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేత



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 10, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ప్రజలలో మమేకమై ప్రజలకు అత్యంత చేరువై పోలీసు సేవ లను అందించడానికి నిరంత రం కృషి చేస్తుందని ఆదిలాబా ద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. మంగళ వారం బీంపూర్ మండలం లో ని మారుమూల గ్రామాలైన గు బిడి, టెకిడి రాంపూర్, కరంజీ, భగవాన్పూర్ లను సందర్శించి ప్రజలతో పోలీసు మీకోసం కా ర్యక్రమాల నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అడవి లో అత్యంత మారుమూల గ్రామం భగవాన్ పూర్ కు ద్వి చక్ర వాహనం తో చేరుకొని యువతకు కల్పించిన ఉపాధి అవకాశాలను అందిపుచ్చు కొని గ్రామస్ పేరును కీర్తి ప్రతి ష్టలను పెంపొందించాలని తెలి పారు. అదేవిధంగా గ్రామాలలో ఎలాంటి గంజాయిని పండించ కూడదని సేవించకూడదని తె లి పారు. చట్ట వ్యతిరేకంగా గంజాయిని పండించిన వారిపై కేసులో నమోదు చేస్తూ ప్రభుత్వ పథకాలు రాకుండా జిల్లా యంత్రాంగానికి సిఫార్సు చేయబడుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు త్వరలోనే ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని, ఎక్కువ సంఖ్యలో యువత పాల్గొని ఉద్యోగాలు సాధించి వచ్చిన ప్రదేశంలో ఉద్యోగాల నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా యువత క్రీడారంగంలోనూ అభివృద్ధి చెందాలని నాలుగు గ్రామాలలో వాలీబాల్ కిట్లు క్రికెట్ కిట్లను అందజేసి క్రీడారంగం లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. చిన్నపిల్లలకు చదువు ఒక ప్రాధాన్యతను తెలియజేసి ప్రతి ఒక్కరూ చదువుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. చదువు వల్ల భవిష్యత్తు మారుతుందని, ఉజ్వల భవిష్యత్తు ..మిగతా 6లో

ట్రైబల్ కెఫిటేరియా ప్రారంభోత్సవంలో పాల్గొన్న

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 10, (ప్రజా జ్యోతి) హైదరాబాద్ మసాబ్ ట్యాంక్ లో, ట్రైబల్ మ్యూజియంలో ఏ ర్పాటు చేసిన ట్రైబల్ కెఫిటేరి యా ప్రారంభోత్సవంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో స హచర ఎస్టీ ఎమ్మెల్యేల తో క లిసి అనిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి ధన సరి అనుసూయ సీతక్క, పలు వురు ఎస్టీ ఎమ్మెల్యేలు, ట్రైకర్ చైర్మన్ లతో కలిసి నూతనంగా ప్రారంభించిన ట్రైబల్ కెఫిటేరి యాలో భోజనం చేశారు.



# కార్మికులందరూ హెల్మెట్ ధరించి డ్యూటీకి రావాలి

### మందమర్రి ఏరియా జిఎం దేవేందర్



**రామకృష్ణాపూర్, జూన్ 10,(ప్రజాజ్యోతి):** కార్మికులందరూ ఇంటి నుంచి రక్షణతో హెల్మెట్ ధరించి డ్యూటీకి రావాలని మందమర్రి ఏరియా జిఎం దేవేందర్ అన్నారు.ఆర్కేపీ సిహెచ్పి లో బి బి ఝూ ఆధ్వర్యంలో మంగళవారం స్పెషల్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం (ప్రమాద రహిత అవగాహన సదస్సు- జూన్ 2025) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు డ్యూటీలో ఎల్లప్పుడూ రక్షణ పరికరాలు ధరించి (పిపిఈ) ఎస్ఓపి లో పొందుపరిచిన విధంగా రక్షణ సూత్రాలను అనుసరించి పనిచేయాలని కోరారు. ప్రతి పనిలో నిబద్ధత కలిగి ఉండాలని, ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అన్నారు. కంపెనీ సేఫ్టీ కోసం అన్ని పరికరాలను సమకూర్చుతుందని అన్నారు. కంపెనీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం రఘుకుమార్, ఏరియా సేఫ్టీ రవీందర్, ఏజీఎం వెంకటరమణ, ఏఐటీయూసీ యూనియన్ సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ అలీ, వైస్ ప్రెసిడెంట్ లింగయ్య, ఫిట్ సెక్రెటరీ హరి రామకృష్ణ, ఇంజనీర్ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 10 ప్రజా జ్యోతి** ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ తెలిపారు మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం గన్నారం గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సు సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను పరిశీలించి రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి శాశ్వతంగా సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఇంటి పేరు పేరు తండ్రి పేరు భూమి విస్తీర్ణం హెచ్చుతగ్గులు ఇతర వివరాల నమోదుపై వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు అనంతరం దుర్గానగర్ లో కొనసాగుతున్న భూభారతి సదస్సును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు కార్యక్రమంలో తహసిల్దార్ మధుకర్ ఉపతహసిల్దార్ సరిత రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు



### ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజలకు

## సొంతింటి కళ సాకారం

### జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావు

**జైనూర్,జూన్10(ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజలకు సొంత ఇంటి కల సహకారం అవుతుందని జై నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావు అన్నారు. మంగళవారం జైనూర్ మండలకేంద్రంలోని సోనుపటేల్ గూడలో ఎంపీడీవో ఎంపీడీవో అధికారులతో కలిసి ఇందిరామ్మ ఇండ్ల నిర్మాణానికిభూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెలఇళ్ళునిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతోప్రజలను మోసంచేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జై నూర్ ఎంపీడీవో సుధాకర్ రెడ్డి,ఎంపీ ఓ మోహన్, జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ ముఖిద్, మండల ఉపాధ్యక్షులు పెందూర్ ప్రకాష్ , కాంగ్రెస్ నాయకులు అంబాజీరావు, కొట్నాక దౌలత్ రావు , అమృత్ రావు , బాబు పఠాన్, ,గ్రామ పటేల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పీఎం జన్మాన్ డీఏ-జిగువా పథకాలపై అవ గాహన

### జూన్ 15 నుండి జూన్ 30 వరకు ఐ ఈ సీ డ్రైవ్



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 10, (ప్రజా జ్యోతి)** గిరిజనులు, సామాజికంగా వెనుకబడిన వర్గాల్లో 100% లబ్ధి దారుల నమోదు లక్ష్యంగా ముందుకు వేల్తున్నారు. గిరిజనులు, సామాజికంగా వెనుక బడిన వర్గాల సాధికారత దిశ గా కీలక అడుగుగా, జిల్లా యంత్రాంగం పీఎం జన్మాన్ (ప్రధాన్ మంత్రి జనజాతీయ న్యాయ మహా అభియాన్) మరియు డీఏ-జిగువా (డెవల ప్మెంటల్ యాక్షన్ ఫర్ జస్టిస్ అండ్ యూనిటీ ఫర్ గ్రేటర్ అడ్వాన్స్మెంట్) పథకాలపై విస్తృత స్థాయి సమాచారం, విద్య, కమ్యూనికేషన్ (ఐఈసి) ప్రచారాన్ని ప్రారంభించ బోతోం ది. ఈ ప్రచారం జూన్ 15 నుం డి జూన్ 30 వరకు జరగనుం ది. ఈ కాలంలో అన్ని అర్హులైన లబ్ధిదారులను 100%గా నమో దు చేయడం లక్ష్యంగా పెట్టు కుంది.ఈ ప్రచారంలో గ్రామ సభలు, ఇంటింటి ప్రచారం, సముదాయ సమావేశాలు, హోర్డింగ్స్, గోడ చిత్రాలు, డిజి టల్ అవగాహన కార్యక్ర మా లు గిరిజన గ్రామాల్లో నిర్వహిం చబడతాయి. ముఖ్యంగా అ త్యంత పాడిపోయిన గిరిజన గుంపులు (పివిటిజి )ల పై ప్ర త్యేక దృష్టి సారించబడుతుం ది.పీఎం జన్మాన్ పథకం ద్వా రా గిరిజన గ్రామాలలో ఇళ్లు, తాగునీరు, విద్య, ఆరోగ్యం, రహదారులు వంటి ప్రాథమిక మౌలిక వసతులు, నిబంధనల ను అందించడం పై దృష్టి సా రించనుంది. దీనికి తోడుగా డీ ఏ-జిగువా పథకం సామాజిక న్యాయం, ఆర్థిక అభివృద్ధి, జీవనోపాధి అవకాశాల ద్వారా వెనుకబడిన వర్గాలను సాధికా రత దిశగా నడిపించనుంది.ఈ ప్రచారంలో జిల్లా అధికారులు, గిరిజన సంక్షేమ అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్ వాడీ టీచర్లు, స్వయం సహా య సంఘాల సభ్యులు, ఆశా వర్కర్లు, పీసా కార్మికులు, పం చాయితీ కార్యదర్శులు, గ్రామ సంఘాలు (వివో లు ), బ్లాక్ డెవలప్మెంట్ ఆఫీసర్లు (బిడి ఓ లు), అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనే జర్లు (ఏపీ ఎంశ) కీలక పాత్ర పోషించనున్నారు. ప్రజా ప్రతినిధులు మరియు పౌర సమా జ సంస్థలు కూడా ఈ ప్రచారం లో చురుకుగా పాల్గొననున్నా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ మాట్లాడుతూ, “ఇది కేవలం ప్రభుత్వ పథకం కాదని, ఇది ప్రజల ఉద్యమం అని అన్నా రు. ప్రతి అర్హులైన కుటుంబాని కి చేరుకోవడం కోసం తాము ని శ్చయబద్ధంగా పని చేస్తున్నా ము” అని తెలిపారు.ప్రచార కాలంలో, లబ్ధిదారులకు ఆ యుష్మాన్ భారత్ కార్డు, జనధ న్ ఖాతా, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పీఎం కిసాన్ క్రెడిట్ కార్డ్, బీమా సౌకర్యాలు ఇతర పథ కాలపై వివరాలు అందించి, ఎలా లబ్ధి పొందాలో సూచన లు ఇవ్వబడతాయని, గిరిజన ప్రాంతాలను ఆత్మ నిర్భరంగా, ఉజ్వలంగా మార్చే లక్ష్యంతో, ఈ అవగాహన ప్రచారం ప్రభు త్వం సమగ్ర అభివృద్ధి, న్యాయం ఐక్యత పట్ల ఉన్న నిబద్ధ తను ప్రతిబింబిస్తుందని అన్నా రు.



## మోడీ క్యాంటీన్ న్యాయవాది నల్లుల సంగీత ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

బెల్లంపల్లి, జూన్ 10(ప్రజాజ్యోతి) మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో కన్నుల లైన్స్ క్లబ్ వద్ద కంటి చికిత్స కొరకు వచ్చిన పెషేట్స్ ఎండలో ఇబందులు పడుతున్న పెషేట్స్‌కి మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణ స్థానిక న్యాయ వాది నల్లుల సంగీత గొడుగులు.. అల్పాహారం పంపిణి చేసారు... మోడీ క్యాంటిన్ వారికీ వారు హృదయపూర్వకధన్యవాదాలు తెలియజేసారు..




## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గిరి పాఠశాలలు

### ఏసి ఎం ఓ.. పూర్కా ఉద్ధవ్

**వాంకిడి,జూన్ 10 ( ప్రజా జ్యోతి)** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గిరి పాఠశాలలలు నిర్వహణ కొనసాగుతుందని పూర్కా ఉద్ధవ్ అన్నారు, మంగళవారం రోజు బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల బడిబాట సుప్రవైజర్ మనోహర్ తో పాటు చౌప న్ గూడా, చిన్నపిల్లల, పిప్పర్ గొంది పాఠశాల ఉపాధ్యాయులతో, పిల్లలతో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఏసి ఎంఓ పూర్క ఉద్ధవ్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా, గిరి పాఠశాలలో నిర్వహణ కొనసాగుతున్నాయని, ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, పిల్లల తల్లిదండ్రులను కోరారు, జూన్ 12 నుండి వేసవి సెలవుల తర్వాత, పాఠశాలలో పునః ప్రారంభమం అవుతున్నాయని ప్రతి విద్యార్థిని పాఠశాలలకు పంపాలని ఆయన కోరారు, పునః ప్రారంభంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు అన్ని వసతులు కల్పించామని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో బడిబాట సూపర్వైజర్ కొర్వే త మనోహర్, ఉపాధ్యాయులు రవి, రాజేష్, హనుమంతు, పిల్లలు తదితరాలు పాల్గొన్నారు.

# ప్రపంచ నేత్ర దినోత్సవం సందర్భంగా సాయి భోజన్

## బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో

**బెల్లంపల్లి, జూన్ 10(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ నేత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు బోయినిపల్లి సంతోష్ గార్ల సహకారం తో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు . ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా “ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం” అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్,



సభ్యులు రాజేశ్వరి,జేరిపోతుల చంద్రకళ సేవకులు పోతరాజుల తిరుపతి కడపాక మహేందర్ కోదాడ మల్లేష్ ఎస్.కె పర్వీన్, ఎస్ డి షాహిన్ ఆరుట్ల మౌనిక మరియు దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

---




# క్రీడా పాఠశాలలో ప్రవేశం కొరకు ఎంపిక కార్యక్రమం

## తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల సంచాలకులు ఎ.సోనిబాలా దేవి

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 10 ప్రజా జ్యోతి** రాష్ట్రంలోని హకీంపేట తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో 2025-26 సంవత్సరంలో 4వ తరగతిలో ప్రవేశం కొరకు ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల సంచాలకులు ఎ.సోనిబాలా దేవి ఒక ప్రకటనలో తెలిపారు రాష్ట్రంలోని హకీంపేట ఆదిలాబాద్లో జిల్లాని ప్రాంతీయ క్రీడా పాఠశాలలలో విద్యార్థుల ఎంపిక కొరకు మండల, జిల్లా రాష్ట్రస్థాయి లలో ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 16 నుండి 19వ తేదీ వరకు మండల స్థాయి, 23వ నుండి 26వ తేదీ వరకు జిల్లాస్థాయి, జూలై 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో ఎంపిక జరుగుతుందని, జూలై 18, 19 తేదీలలో కౌన్సిలింగ్, 22వ తేదీ లోగా ఆయా పాఠశాలలలో అడ్మిషన్స్ జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు సెప్టెంబర్ 1, 2016 నుండి ఆగస్టు 31, 2017 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు, 6%ఇ%10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ పుట్, వర్టికల్ జంప్ ఫ్లెక్సిబిలిటీ- మెడికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఎంపిక కార్యక్రమం జరుగుతుందని, ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కలిగిన 10 మంది బాలురు, 10 మంది బాలికల జాబితా రూపొందించి, జిల్లాస్థాయి ఎంపిక కార్యక్రమానికి పంపించాలని, అభ్యర్థుల పూర్తి వివరాలు జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారికి అందించాలని తెలిపారు. జిల్లాస్థాయిలో ఎంపికైన అభ్యర్థులను రాష్ట్రస్థాయికి సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో కనీసం 10 పాయింట్లు కలిగిన అభ్యర్థులను జిల్లా స్థాయికి, జిల్లాస్థాయిలో 10 పాయింట్లు కలిగిన అభ్యర్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు జిల్లా యువజన క్రీడా సర్వీసుల శాఖ అధికారి ఎంపిక కమిటీతో కలిసి ఉత్తమ ప్రతిభ కలిగిన 10 మంది బాలురు 10 మంది బాలికలను రాష్ట్రస్థాయికి పంపించవలసి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఆధార్ కార్డు ఒరిజినల్, 4వ తరగతి బోనఫైడ్ సర్టిఫికెట్ జనన ధ్రువీకరణ పత్రం 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, కుల ధ్రువీకరణ పత్రం 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావాలని తెలిపారు. ఆసక్తి, అర్హత కల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

## వ్యవసాయాధికారిణి సుష్మ



**బెల్లంపల్లి, జూన్ 10(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా బీబెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు వ్యవసాయాధికారిణి సుష్మ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 30కిలోల బస్తాను రూ.2,138 రైతులు చెల్లించి తీసుకోవాలని పేర్కొన్నారు. జీలుగ విత్తనాలు కావాల్సిన రైతులు పట్టా పాస్పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ సంప్రదించాలన్నారు. పచ్చిరొట్ట ఎరువుగా జీలుగ విత్తనాలు ముందుగా సాగు చేయాలని పేర్కొన్నారు.

---

## సమస్యలు పరిష్కరిస్తామని

# రాష్ట్ర మంత్రి హామీతో దీక్ష విరమణ

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 10 ప్రజా జ్యోతి** జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ముందు వివిధ సమస్యల పరిష్కారం పై తలపెట్టిన రిలే నిరాహార దీక్షను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) హామీతో విరమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు వివిధ సమస్యలపై రాజ్ గోండ్ సేవా సమితి గోండ్వానా పంచాయతీ రాజ్ సెంటర్ జిల్లా మేడిలు చేపట్టిన రిలే నిరాహార దీక్షను జాతీయ నాయకులు సిడాం అర్జు, దీక్ష దారులను జిల్లా కలెక్టర్ ఛాంబర్ కు పిలిపించి రాష్ట్ర మంత్రి తో ఫోనులో మాట్లాడించి నిరాహార దీక్షను విరమింప చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు టైగర్ జోన్ రద్దు కోసం తీర్మానం చేశామని రోడ్లు అటవీ భూముల సమస్యలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అంగన్వాడి కేంద్రాలు పాఠశాలల భవనాల నిర్మాణానికి అటవీ శాఖ తో మాట్లాడి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మంత్రి హామీ మేరకు దీక్ష విరమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దీక్షదారులకు నిమ్మరసం అందించి దీక్ష విరమణ చేశారు కార్యక్రమంలో



సి.ఐ రెవెన్యూ డివిజన్ అధికారి రాజ్ గోండ్ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు మడావి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మడావి నర్సింగ్ రావు సర్పంచ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి గుణవంతరావు ఆడ తాను తిర్యాణి సార్ మేడి టేకం గంగారం కోర్కెట నానేశ్వర్ సిడం సూరు మాస్టారు, మహిళా ఆదర్శ సంఘం అధ్యక్షులు దాసరి విజయ, బావునే బాపురావు తదితరులు పాల్గొన్నారు

---



# రైతుల భూములకు రక్షణ కవచముల భూభారతి

**బెల్లంపల్లి, జూన్ 10(ప్రజాజ్యోతి)** మంచిర్యాల్ జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం నర్సాపూర్ గ్రామంలో జరిగిన రైతు సదస్సులో తాండూరు మండల తహసిల్దార్ జ్యోత్స్న పాల్గొని భూ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా జ్యోత్స్న మాట్లాడుతూ ఏండ్ల తరబడిగా ఉన్న భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం కానున్నాయని రైతుల భూములకు రక్షణ కవచముల భూభారతి అన్నారు, భూభారతి రైతుసదస్సు నర్సాపూర్ లో 30 మదనాపూర్ లో 25 దరఖాస్తులు వచ్చాయని తాహసిల్దార్ జ్యోత్స్న తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అజాజోద్దీన్ జూనియర్ అసిస్టెంట్ పద్మ రికార్డు అసిస్టెంట్ రాజేశ్వరి మండల సర్వేయర్ వసంతరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని బస్సులు..

# తరచూ ప్రమాదాలు

**బెల్లంపల్లి, జూన్ 10(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా విద్యా సంస్థలు ఈ నెల 12వ తేదీ నుంచి పునఃప్రారంభం కానున్నాయి. కానీ ప్రైవేట్ బడుల బస్సులకు ఫిట్నెస్ లేదని ప్రజలు మండిపడుతున్నారు. జిల్లాలో 380 బస్సుల్లో సగానికి పైగా వాటికి ఫిట్నెస్ లేవని సమాచారం. ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనిఖీలు చేపట్టి సీజ్ చేస్తామని రవాణాశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు



# సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ

### మండల వ్యవసాయ శాఖ అధికారి సుష్మ



**బెల్లంపల్లి, జూన్ 10(ప్రజాజ్యోతి)** రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు తాండూరు మండల వ్యవసాయ శాఖ అధికారిని సుష్మ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఈ వానకాలం సీజన్‌కు సంబంధించి 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె(జీలుగ)విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు మండలానికి 243 క్వింటాళ్లు జీలుగ విత్తనాలు వచ్చినట్లు 30 కిలోల జీలుగ విత్తనాల బస్తా ధర 50% శాతం ప్రభుత్వ సబ్సిడీ పోగా రైతు రూ. 2138 చెల్లించాలన్నారు మండలంలో జీలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని వచ్చి విత్తనాలు తీసుకోవాలని నేటినుండి జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు



# గుడుంబా విక్రయించిన వ్యక్తికి రూ.50 వేల జరిమానా

### ఇచ్చోడ ఎక్సైజ్ సిఐ జుల్ఫికర్

ఇచ్చోడ రూరల్, జూన్ 10, (ప్రజా జ్యోతి) గుడుంబా విక్రయించవద్దని పలుమార్లు బైండోవర్ చేసిన ప్పటికీ గుడుంబా బహిరం గం గా విక్రయించిన వ్యక్తికి 50వేల రూపాయలు జరిమానా విధిం చినట్లు ఇచ్చోడ ఎక్సైజ్ సిఐ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు. గుడిహత్నూర్ మండలంలోని ముత్నూర్ గ్రామానికి చెందిన గులే శివాజీ అనే వ్యక్తి గుడుం బా కేసులో పలుమార్లు పట్టుబ డితే గుడిహత్నూర్ ఎమ్మార్వో దగ్గర బైండోవర్ చేయడం జరి గిందని, అయినప్పటికీ మళ్ళీ గుడుంబా అమ్ముతూ పట్టుబ డ్డాడని అన్నారు. శివాజీ బైండో వర్ ఉల్లంగించి నందుకు 50 వే ల రూపాయలు జరిమానా వి ధించినట్లు తెలిపారు. మంగళ వారం గులే శివాజీ 50 వేల రూపాయలు చాలన్ రూపంలో చెల్లించినట్టు ఎక్సైజ్ ఇన్ స్పెక్ట ర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు.

# ఆస్పత్రి సేవలపై నమ్మకం కలిపించలేకపోతున్న యాజమాన్యం



**రామకృష్ణాపూర్, జూన్ 10,(ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిని మంగళవారం సీఐటీయూ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం దృష్ట్యా డిస్పెన్సరీ ఏరియా ఆసుపత్రులను నిర్మించిన యాజమాన్యం సరైన డాక్టర్లను నియమించకపోవడం, మందులను సరిగ్గా అందుబాటులో ఉంచకపోవడంతో కార్మికులకు సింగరేణి ఆసుపత్రులపట్ల నమ్మకం కోల్పోతున్నదని విమర్శించారు. ఒకవైపు యాజమాన్యం రిఫరల్ వ్యవస్థను తగ్గించాలని కార్మికులకు న్యాయం నాణ్యమైన వైద్య సేవలు అందించాలని చెబుతున్నప్పటికీ ఆచరణలో అవి అందుబాటులోకి రావడంలేదని ముఖ్యంగా ఏరియా ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల కొరకు స్కానింగ్ మిషన్లు, నవజాత పిల్లల కొరకు ఇంక్యుబేటర్లు అందుబాటులో లేకపోవడం మూలంగా పక్కనున్న పట్టణాలకు పంపించడం మూలంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. యాక్సిడెంట్ రిపోర్ట్ తో హాస్పటల్ అడ్మిట్ అయిన తర్వాత ఫిట్ ఇచ్చేంతవరకు ఆసుపత్రిలో ఉంచుకోవడం వల్లన మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, చివరకు యాజమాన్యం ఏర్పాటుచేసిన సిటి స్కానింగ్ మిషన్ పని చేయకపోయినా పట్టించుకోవడంలేదని అన్నారు. రక్త పరీక్షలను నిర్వహించే పరికరాలు, టెక్నీషియన్ల సంఖ్యను పెంచాలని అన్నారు. మరోవైపు గెలిచిన సంఘం ఏరియాలో జరిగే స్ట్రక్చరల్ సమావేశాల్లో కార్మిక సమస్యలను పై యాజమాన్యంను ప్రశ్నించకపోవడం వలన కార్మిక సంక్షేమం కుంటుపడుతున్నదని, స్ట్రక్చరల్ సమావేశాలలో మాట్లాడుతున్నామని చెబుతున్న నాయకులు సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదో కార్మికులకు చెప్పాలని, ఓడిన సంఘాల వలె వినతి పత్రాలు ఇవ్వడం మానుకొని గత స్ట్రక్చర్ సమావేశాలలో పెట్టిన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదని యాజమాన్యాన్ని నిలదీసే తత్వాన్ని పెంచుకోవాలని సూచించారు. మెడికల్ కార్డుపై ట్రీట్మెంట్ కొరకు కార్పొరేట్ హాస్పిటల్కు వెళ్ళినప్పుడు ట్రీట్మెంట్ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న కార్పొరేట్ ఆసుపత్రులలో పి.ఆర్.ఓ లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకట్ స్వామి, ట్రెజరర్ వడ్లకొండ ఐలయ్య, వైస్ ప్రెసిడెంట్ అలవాల సంజీవ్, ఆర్గనైజర్ లింగాల.రమేష్, సివిల్ ఫిట్ సెక్రటరీ రాజ్ కుమార్, కాసిపేట-2 అసిస్టెంట్ పిట్ డి.సురేష్ విజయ్ కుమార్ లు ఉన్నారు.



# పర్యావరణ హితమే ఆయుష్ అభిమతం

**బోథ్, జూన్ 10 (ప్రజా జ్యోతి)** ఆయుష్ విభాగం ద్వారా అంతర్జాతీయ యోగ దినోత్సవ దశాబ్ది వేడుకల్లో భాగంగా 25 రోజుల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమం లో భాగంగా 13 వ రోజు మంగళవారం హరిత యోగాలో సోనాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.సచిన్ , సోనాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెట్లపెల్లి పుష్పల, ఉపాధ్యాయులు రాడపు మధుసూదన్, ఎంపిడిఓ ఆఫీసు సిబ్బంది దామెర్ల ప్రమీల,సోనాల ఆయుష్ యోగ ఇన్స్ట్రక్టర్ మునిగెల యోగిత , అంగన్వాడీ సిబ్బంది క్రిష్ణ వేణి,సులోచన గ్రామ ప్రజలు సుభాష్ పటేల్ సూర్య,అనిల్,శ్రీధర్, వెంకట స్వామి,సంజయ్, భూపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుపేద గిరిజన యువకులకు ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవాలి

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 10, (ప్రజా జ్యోతి)** రాజీవ్ యువ వికాస నిరుపేద గిరిజన యువకులకు న్యాయం చేసి ఉపాధి కల్పించేలా చర్య లు చేపట్టాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఎస్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎం పీ లతో హైదరాబాద్ ఎస్ ఆర్ శంకరన్ కాన్ఫరెన్స్ హాలు లో జరిగిన గిరిజన పథకాల చర్చ పై జరిగిన సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పాల్గొ న్నారు. తెలంగాణ రాష్ట్ర ట్రై బల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వ ర్యంలో హైదరాబాద్ మసాబ్ ట్యాంక్ లో గల ఎస్ ఆర్ శంకర న్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రాజీవ్ యువ వికాసం,ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాల అమలు, ఇతర గిరిజనుల స మస్యలపై నిర్వహించిన సమా వేశానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ స మావేశానికి వచ్చిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి తెలంగాణ గిరిజన కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి, ట్రైకోర్ చై ర్మన్ బెల్లయ్య నాయక్ లు శా లువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాధవ్ మాట్లాడుతూ రా జీవ్ యువ వికాసం పథకంలో నిరుపేద గిరిజన యువకులకు న్యాయంచేసి, ఉపాధి కలిపిం చేలా చర్యలు చేపట్టాలని ఆ న్నారు, గిరిజనులు పడుతున్న పలు ఇబ్బందులను వివరించారు.

# ఆదిలాబాద్ రిమ్స్‌లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 10, (ప్రజా జ్యోతి)** జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి చర్య లు తీసుకుంటున్నామని ఎమ్మె ల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ రిమ్స్ ఆవరణలో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ ఆస్పత్రి ని మంగళవారం రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తో కలిసి ఎమ్మె ల్యే పరిశీలించారు. రూ: 23 కో ట్ల కేంద్రం నిధుల వ్యయంతో ఈ ఆస్పత్రిని నిర్మించడం జరి గిందని,నిర్మాణ పనులు పూర్త య్యాయని తెలిపారు. కార్పొ రేట్ కు దీటుగా ఆసుపత్రిని నిర్మించడం జరిగిందని పేర్కొ న్నారు. జిల్లాకు సూపర్ స్పెషా లిటీ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ ఆ స్పత్రి అందించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి, దానికి సహక రిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. త్వర లో క్రిటికల్ కేర్ ఆస్పత్రిని ప్రా రంభించడానికి కేంద్ర, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రులతో పా టు జిల్లా ఇన్చార్జి మంత్రి సీత క్కను ఆహ్వానిస్తామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో నా యకులు ఆకుల ప్రవీణ్, కృష్ణ యాదవ్, భరత్, రాకేష్, తది తరులు పాల్గొన్నారు.





## మార్కెట్ యార్డులో మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషి

**బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి**

**బోథ్, జూన్ 10 (ప్రజా జ్యోతి)** వచ్చే రబి సీజన్ వరకు బోథ్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మరిన్ని అధునాతనమైన సౌకర్యాలు కల్పిస్తామని, మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సంబంధించి పలు ప్రతిపాదనలు పంపించామని, కొన్నింటికి త్వరలోనే టెండర్లు పిలవడం జరుగుతుందని, అలాగే మౌలిక సదుపాయాల కల్పన కోసం, గోదాముల అభివృద్ధి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నిర్ణయించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వసంతరావు ఆడే, పాలకవర్గ సభ్యులు, మార్కెట్ కమిటీ కార్యదర్శి విట్టల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య పరిరక్షణకు వరల్డ్ విజన్ సంస్థ ఆధ్వర్యంలో దోమ తెరల పంపిణీ

**లక్ష్మణ చాంద, జూన్ 10 (ప్రజా జ్యోతి)** మండలంలోని స్థానిక రైతు వేదిక వడ్యాల్ గ్రామంలో వరల్డ్ విజన్ ఇండియా నిర్మల్ ఏడిపి ఆధ్వర్యంలో పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం 180 కుటుంబాలకు వరల్డ్ విజన్ సంస్థ ఆధ్వర్యంలో దోమ తెరలను పంపిణీ చేశారు. వరల్డ్ విజన్ సంస్థ మేనేజర్ బ్రహ్మన్న మాట్లాడుతు వర్షాకాలంలో పిల్లలు మలేరియా, డెంగ్యూ బారిన పడకుండా బాలల సంరక్షణ సంక్షేమం కోసమే దోమ తెరలను వరల్డ్ విజన్ సంస్థ ఆధ్వర్యంలో అందించిందన్నారు. ఈ సంస్థ పిల్లల పరిరక్షణ కోసమే పాటు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు సుమలత, నిఖిల్, హాజరై మాట్లాడుతు బాలలందరూ సురక్షితంగా బాల్య వివాహాలు ఎక్కడ కూడా జరగకుండా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు బాలల హక్కులను పరి రక్షించాలని బాలలపై ఎటువంటి అఘాయిత్యాలు జరిగిన 1098 నెంబర్ కు ఫోన్ చేసి తెలుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అమీర్ ఖాన్, వరల్డ్ విజన్ కోఆర్డినేటర్లు అజయ్, హనుమ, పంచాయితీ కార్యదర్శి, తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

## పోలీసు పిల్లలు ఉన్నత చదువులు చదివి

# ఉన్నత స్థానాలకు ఎదగాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**జెఈఈ అడ్వాన్స్ లో ఓపెన్ క్యాటగిరిలో 72 ర్యాంకు సాధిం చిన ఇచ్చోడ సీఐ కుమారుడు బండారి రుష్మిత్**

**శాలువా తో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేసి అభినందన లు తెలిపిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఈ సంవత్సరం జరిగిన మూ డు పరీక్షలలో జేఈఈ అడ్వా న్స్‌లో ఓపెన్ క్యాటగిరి 72వ ర్యాంకు, జేఈఈ మెయిన్స్‌లో**

**ఆల్ ఇండియా 31వ ర్యాంకు, తెలంగాణ ఎంసెట్ లో రాష్ట్రం లో 7వ ర్యాంకు సాధించిన విద్యార్థి**

**ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే విధంగా ఎదగాల ని ఆకాంక్ష**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 10, (ప్రజా జ్యోతి)** పోలీసు కుటుంబీకులు పోలీ సు ఉద్యోగుల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శి ఖరాలను అధిరోహించి జిల్లా పోలీసు కీర్తిని ప్రతిష్టను మరిం త పెంపొందించే విధంగా రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పరీక్ష లలో ఉత్తమ ర్యాంకులను పొం ది తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలను పేరును పెంపొందించే విధంగా కష్టపడి చదవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకాంక్షించా రు. ఈ సందర్భంగా స్థానిక పో లీస్ ముఖ్య కార్యాలయం లో ఇచ్చోడ సీఐ బండారి రాజు కు మారుడు బండారి రుష్మిత్ ఈ సంవత్సరం జరిగిన జేఈఈ అ డ్వాన్స్ పరీక్షలు జాతీయ స్థా యి ఓపెన్ క్యాటగిరిలో 72వ ర్యాంకును ఓబీసీ కేటగిరీలో 7వ ర్యాంకును సాధించి జిల్లా ఎస్పీ చే సత్కరించబడ్డాడు. ఈ విద్యార్థి ఈ సంవత్సరం జరిగిన మూడు పరీక్షల లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు అందులో ముఖ్యంగా తెలంగా ణ రాష్ట్ర ఎంసెట్ లో రాష్ట్రంలో ఏడవ ర్యాంకును సాధించా డు, జేఈఈ మెయిన్స్ లో ఆ లిండియా కేటగిరీలో 31వ ర్యాంకును, జేఈఈ అడ్వాన్స్ లో ఆల్ ఇండియాలో 72వ ర్యాంకును ఓబీసీ కేటగిరీలో 7వ ర్యాంకును సాధించి జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్టలను పెం పొందించాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని కలిసిన ఇచ్చోడ సిఐ తన కుమారుడిని జిల్లా ఎస్పీ అభినందించి మరిన్ని వి ద్యాభ్యాసంలో, జీవితంలో ఇలాంటి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల కల ను సకారం చేయాలని, పోలీ సు కుటుంబ సభ్యుల కీర్తిని పెంపొందించాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని పోలీసు సిబ్బంది ఇలాంటి వారిని స్ఫూ ర్తిగా తీసుకొని ఉన్నత స్థానాల కు ఎదగాలని, ఉన్నత చదువు లను అభ్యసించాలని తెలిపా రు. ఈ కార్యక్రమంలో సిసి కొం డరాజు, పోలీసు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు పోలీస్ సబ్ కంట్రోల్‌లు దోహదపడతాయి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**శివాజీ చౌక్ వద్ద పోలీస్ సబ్ కంట్రోల్ ప్రారంభం**

**ఎస్బిఐ బ్యాంకు పరిసర ప్రాం తాలలో నేరాల నియంత్రణ,**

**ట్రాఫిక్ కంట్రోల్ కు సబ్ కంట్రో ల్ ద్వారా పర్యవేక్షణ**

**త్వరితగతిన స్పందించడానికి అందుబాటులోకి పోలీస్ సి బ్బంది**

**ప్రజలకు తక్షణ సహాయార్థం షిఫ్ట్ ల వారిగా అందుబాటులో ఉండనున్న పోలీసు సిబ్బంది**

**పోలీస్ సబ్ కంట్రోల్ రూమ్ కు సహకరించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 10, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలోని మా ర్కెట్ ఏరియా ముఖ్యమైన ప్ర దేశం శివాజీ చౌక్ లో నిత్యం ర ద్దీగా ఉంటూ ప్రజలతో నిండి ఉంటుందని, ఆ ప్రదేశంలో ఎ లాంటి పోలీసు సహాయ సహ కారాలు అవసరమున్న తక్షణ సహాయార్థం ఎస్బిఐ బ్యాంకు వద్ద పోలీస్ సబ్ కంట్రోల్ అం దుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నా రు. దాని ని మంగళవారం ఉద యం జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపిఎస్, ఎస్బిఐ బ్యాంకు వారి సహకారం తో ప్రారంభిం చారు. మొదటగా బ్యాంకు ఉ న్నతాధికారుల జిల్లా ఎస్పీకి పు ష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, సిబ్బంది సమక్షంలో సబ్ కంట్రో ల్ ను ప్రారంభించారు. ఈ సం దర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ శివాజీ చౌక్ ప్రాంతం అ నునిత్యం గ్రామీణ ప్రాంత ప్రజ లతో రద్దీగా ఉంటుందని, ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, ఎలాంటి నేరా లు జరగకుండా ముందస్తు చ ర్యల్లో భాగంగా పోలీసు సిబ్బం ది ప్రజలకు అందుబాటులో ఉండడానికి, అవాంఛనీయ సంఘటనలో జరిగిన వెంటనే అత్యవసర సమయంలో స్పం దించే విధంగా పోలీసు సిబ్బం ది ఉండే విధంగా సబ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించడం జరిగిం దని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ లో సిబ్బంది ఉదయం నుండి రాత్రి వరకు అందుబా టులో ఉంటూ ఎలాంటి అవ సరమున్న ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తారని తెలి పారు. బ్యాంకు లో నిత్యం ప్ర జలు నగదు లావాదేవీలు జరి గే పరిస్థితి ఉన్నందున ఎలాం టి నేరాలు జరగకుండా అడ్డుకో వడానికి ఈ కంట్రోల్ రూమ్ సిబ్బంది కృషి చేస్తారని తెలి పారు. తదుపరి బ్యాంకు ను పరిశీలించి బ్యాంకులో ఉన్న టువంటి లాకర్లకు భద్రత విష యంలో తీసుకుంటున్న చర్యల ను పరిశీలించారు. అలారం సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్త మై ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి , పట్ట ణ సిఐలు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, ము న్సిపల్ డీఈఈ కార్తీక్, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ జి రామచం ద్రరావు, సత్యనారాయణ, సు రేష్, శ్రీధర్, ఉత్పల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో ముగిసిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలు

**విజేత హైదరాబాద్ జట్టు .. ముగింపు కార్యక్రమంలో ఎంపి, ఎమ్మెల్యే**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 10, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ ఇందిరా ప్రియద ర్శిని మైదానంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి హాకీ సబ్ జూని యర్ టోర్నమెంట్ మంగళవా రం ముగిసింది. టోర్నమెంట్ లో ఉమ్మడి జిల్లాల జట్లు పా ల్గొన్నారు. ఇందులో క్రీడాకారు లు ఉత్తమ ప్రతిభను కనబరి చారు. ఈ టోర్నమెంట్ విజేత గా హైదరాబాద్ జట్టు నిలి చిం ది. నిజామాబాద్, నల్గొండ రెం డు, మూడవ స్థానాలను సా ధించాయి. ఈ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా ఏర్పా టు చేసిన కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సం దర్భంగా విజేతలకు బహు మ తులు ప్రధానం చేసి అభినం దించారు. రాష్ట్ర క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాల ని ఆకాంక్షించారు. జిల్లాలో రా ష్ట్ర స్థాయి టోర్నమెంట్ ను వి జయవంతంగా పూర్తి చేయడం పట్ల నిర్వాహకులకు అభినంద నలు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో తెలంగాణా హాకీ అ సోసియేషన్ అధ్యక్షులు విజ య్ కుమార్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బా లూరి గోవర్ధన్ రెడ్డి, గిరిజన క్రీ డల అభివృద్ధి అధికారి పార్ధ సారథి, యూనుస్ అక్బాని, రాష్ట్రపాల్ తో పాటు పలువు రు క్రీడాకారులు, కోచ్ లు పా ల్గొన్నారు.

## పాఠశాలలను త్వరితగతిన శుభ్ర పరచాలి

**ఎంపీడీవో రాథోడ్ రాధ**



**లక్ష్మణ చాంద, జూన్ 10 (ప్రజా జ్యోతి)** పాఠశాలలు పుణ ప్రారంభం అవుతుండడంతో పాఠశాల భవనాలను, తరగతి గదులను, టాయి లెట్స్, వాటర్ ట్యాంక్ లను త్వరితగతిన శుభ్రం చేయించాలని ఎంపీడీవో రాథోడ్ రాదా కార్యదర్శులకు సూచించారు. మంగళవారం రోజున లక్ష్మణ చాంద మండల కేంద్రంలో గల ప్రాథమిక పాఠశాల, బోరిగాం గ్రామపంచాయతీ లోని వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాల లను పరిశీలించి, బాబా పూర్ ఉన్నత పాఠశాలలోని అంగన్వాడి సెంటర్ తో పాటు పొట్టపల్లి ప్రాథమిక పాఠశాలలోని గదులను పరిశీలించగా అవి శిధిలావస్థలో ఉన్నందున ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు విన్నవించారు. వర్షాకాలంలో శిధిలావస్థలో ఉన్న గదులను వాడరాదని అన్నారు. ఈనెల 12వ తారీకు నుండి పాఠశాలలు పున ప్రారంభం కావడంతో పంచాయతీ సెక్రటరీలు గ్రామ పెద్దలు పాఠశాలలను పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అమీర్ ఖాన్, ఎంఈఓ అశోక్ వర్మ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజలను భయపెట్టి దందా చేసే రౌడీ అరెస్ట్

**జిల్లాలో రౌడీయిజం లేకుండా చేస్తాం**
**రౌడీ అని పేరు చెప్పుకొని దం దా చేసే వారిపై పోలీసుల ఉ క్కుపాదం**
**ప్రజలను భయభ్రాంతులకు గు రిచేసేలా ఇలాంటి చర్యలు చే పట్టిన, చట్టపరమైన చర్యలు తప్పవు**
**రౌడీ కైంచీ సలీంతో పాటు, ఇద్దరి అరెస్ట్**
**ఇప్పటివరకు కీలక నిందితుడు కైంచీ సలీం పై 5 కేసులు నమో దు**
**ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ లో బాధితుని హిం సించి కొట్టిన కేసు, రూరల్ పో లీస్ స్టేషన్ లో ఎక్స్ ట్రాక్షన్, ఆమ్స్ యాక్ట్ లలో కేసులు**
**వివరాలను వెల్లడించిన ఆది లాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 10, (ప్రజా జ్యోతి)** రౌడీయిజాన్ని జిల్లా పోలీసులు ఉక్కు పాదంతో అణచివేస్తామ ని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీ వన్ రెడ్డి తెలిపారు. పలు కేసు లలో ప్రధాన నిందితుడు, రౌడీ షీటర్, ప్రజల వద్ద డబ్బులను వసూలు చేస్తూ, ప్రజలకు భ యభ్రాంతులకు గురి చేస్తూ, క త్తులు చూపిస్తూ బెదిరిస్తున్న, అమాయకులని కొడుతూ రౌడీ యిజం చేస్తున్న రౌడీ షేక్ స లీం ఏ కైంచీ సలీంను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఇతను రౌడీయిజం ద్వారా అ మాయక ప్రజల వద్ద బెదిరించి, డబ్బులు వసూలు చేస్తూ బెది రింపులకు పాల్పడడం చేస్తు న్నాడని, అదేవిధంగా ఆదిలా బాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కిడ్నాప్ కేసు, ఎక్స్ ట్రాషన్ కేసు, రూరల్ పోలీస్ స్టే షన్ లో వ్యక్తిని బెదిరించి డ బ్బులు వసూలు చేసిన కేసు లో, సోషల్ మీడియాలో కత్తు లతో పోస్టులు పెడుతూ ప్రజల ను భయభ్రాంతులకు గురిచేసి న కేసులో అరెస్టు చేసి రిమాం డ్ కు పంపడం జరిగిందని తెలి పారు. జిల్లాలో రౌడీయిజం చే సే వారిని ఉక్కు పాదంతో అణ చివేస్తామనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు తీ సుకుంటూ రౌడీయిజాన్ని జిల్లా లో కనుమరుగు చేస్తామని తె లిపారు. ప్రజలు నిర్భయంగా ఎలాంటి ఇబ్బందులకు గురి చే సినా జిల్లా పోలీసు యంత్రాం గాన్ని సంప్రదించాలని తెలిపా రు. జిల్లా పోలీసులు ఎల్ల వేళ లా అందుబాటులో ఉంటూ అన్ని రకాల సహాయ సహ కా రాలు అందిస్తామని తెలిపారు. నేరుగా సంప్రదించలేనివారు జిల్లా ఎస్పీని వాట్సప్ ద్వారా సంప్రదించవచ్చని వాట్సాప్ నెంబర్ 8712659973 కి మె సేజ్ ద్వారా సమాచారాన్ని తె లియజేయవచ్చని తెలిపారు.

**ఇవి నాలుగు కేసుల వివరాల**

రూరల్ పోలీస్ స్టేషన్ నందు నమోదైన కేసు

1) %జతీ. చీశీ. 176/2025, ఖ/ూవష. 308 (5) తీ/ష 3 (5) దీచీూ%



(వసూలు/దౌర్జన్యంగా వసూలు చేసినట్లు)ఈ కేసుకు సంబంధించిన వివరాలు

07.06.2025 న సాయంత్రం 8 గంటలకు మొత్కుల్వార్ రాజు ఏ బాలూ %ం/శీ% విజయ్, వయ స్సు: 42 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, వృత్తి: పె యింటర్, నివాసం: క్రాంతినగ ర్, ప్రస్తుతం ఇందిరమ్మ కాలనీ, ఆదిలాబాద్ టౌన్కు వచ్చి పో లీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశా రు. ఆయన ఫిర్యాదులో మూ డు నెలల క్రితం బంగారిగూడ కు చెందిన ముజ్జు అనే వ్యక్తి నుండి రూ.25,000/- రుణంగా తీసుకున్నానని, దానికి రోజుకు రూ.2,500/- వడ్డీ చెల్లించాలనే ఒప్పందం జరిగినట్లు పేర్కొన్నా రు. రెండు నెలల వడ్డీ చెల్లించ గా, ఒక నెల వడ్డీ ఉద్యోగం లేక పోవడం వల్ల చెల్లించ లేకపో యారు. 06.06.2025 న మ ధ్యాహ్నం 2 గంటల సమయం లో ముజ్జు, సమీర్, రౌడీ షీటర్ సలీం తాము నివాసం వద్దకు తెల్ల రంగు కారు లో వచ్చి, ప్ర జల సమక్షంలో వడ్డీ చెల్లించలే దని గొడవ పడ్డారు. సలీం,వడ్డీ చెల్లించకపోతే చంపేస్తానని బె దిరించి, షర్ట్ జేబులోంచి బల వంతంగా రూ.2000/- తీసు కున్నారు. తనను తోసివేశార ని, తన అక్కడున్న గ్రామస్తు లూ బెదిరింపులకు గురయ్యా రు. ఈ విషయం గ్రామస్థులతో చర్చించిన తర్వాత ఆలస్యం గా ఫిర్యాదు చేశానని తెలిపా రు. అవసరమైన చర్యలు తీసు కోవాలని కోరారు.

2) %జతీ. చీశీ. 84/2025 ఖ/ూ 126(2), 127 (2), 140 (3), 133, 115 (2), 351 (3) తీ/ష 3 (5) దీచీూ% (కిడ్నాప్ కేసు)

3) %జతీ. చీశీ. 103/2025 ఖ/ూవష 308(5), 351(3) దీచీూ, ూవష. 25 (1ూ) ూతీఎం ూఛ్% మరియు 67 %ఖ ూఛ్%-2000 (చాకుతో బెదిరింపు ఇన్స్టాగ్రామ్ పోస్ట్)

4) %జతీ. చీశీ. 68/2025 ఖ/ూవష 296(ఎ), 115 (2), 351 (3) తీ/ష 3(5) దీచీూ

ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు.వీరి వద్దనుండి మూడు మొబైల్ ఫోన్లు ఒక ఇన్నోవా కారును స్వాధీనం చేసుకోవడం జరిగిం దని తెలిపారు.ఈ పత్రిక సమా వేశంలో రూరల్ సీఐ కె ఫనిధ ర్, ఎస్ఐ వి విష్ణు వర్ధన్ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# చదువు వల్ల ఆదివాసీలకు అభివృద్ధి సాధ్యం

**మొదటి పేజీ తరువాయి...**

సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు సాధించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. మహారాష్ట్ర తో అనుసంధానంతో ఉన్నందున ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఎలాంటి సమాచారం అయినా తన వద్ద ఉండే ప్రత్యేకంగా నిర్వహించబడుతున్న 8712659973 అనే నెంబర్కు వాట్సప్ ద్వారా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అదిలాబాద్ జిల్లాలో షీ టీం బృందం మహిళలకు అండగా ఉందని, మహిళల వేధింపుల పట్ల కళాశాలలో పాఠశాలలో విద్యార్థినిలకు ఎలాంటి సమస్యలున్న షీ టీం బృందాలకు తెలియజేయాలన్నారు. షీ టీం నెంబర్ 8712659953 కు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సిఐ డి సాయినాథ్, బీంపూర్ ఎస్సై పీర్ సింగ్ నాయక్, గ్రామ పెద్దలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

